జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 28 | జులై | 2025 | పేజీలు : 5

## ఇందిరమ్మ ఇండ్లు చారిత్రాత్మక పథకం

- రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.రైతులకు సరిపడా యూరియా అందించే బాధ్యత ప్రభుత్వానిది
- ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశంలో ఉప




ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

కొత్తగూడెం కలెక్టరేట్, జులై 27, ప్రజా జ్యోతి: ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు

మిగతా 2 లో...

ప్రజా ప్రభుత్వంలో ప్రజల మధ్య చిచ్చుపట్టే ప్రయత్నానికి పూనుకున్నాడు ప్రస్తుత అధికార పార్టీ కాంగ్రెస్ భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు. ప్రజలను అన్ని వైపుల నుండి కలిసిమెలిసి ఉండేలా ప్రయత్నించాల్సిన నాయకుడే చీలికలకు తెర లేపుతున్నాడు. ఎన్నో దశాబ్దాలుగా సమాజం నుండి అసమానతలు ఎదుర్కొంటూ అన్నదమ్ముల వలె కలిసిమెలిసి జీవనం సాగిస్తున్న షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టి) తెగలను చీల్చేందుకు కంకణం కట్టుకున్నాడు ఈ ప్రజాప్రతినిధి. నేరుగా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పునే సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఇతని వ్యవహారం ఇప్పుడు కాంగ్రెస్ నాయకుడి చేతిలో చీలికా బాణం.. గిరిజన ఐక్యతకు విఘాతం అనే విమర్శతో ప్రజా ప్రభుత్వానికి మారక అంటిస్తోంది.

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి




## నాయకుడి చేతిలో...
# చీలికా బాణం...

2 లో..

## గిరిజన ఐక్యతకు విఘాతం...

- లంబాడి, సుగాలి, బంజరాలను ఎస్టి జాబితా నుండి తొలిగించాలని పిటిషన్
- సుప్రీంకోర్టు ను ఆశ్రయించిన భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే
- తెలంగాణ హైకోర్ట్ తీర్పును సవాలు చేస్తూ సుప్రీంలో పిటిషన్ దాఖలు
- తెల్లం వెంకటరావు వ్యవహారంపై ఎస్టి ప్రజలు ఆవేదన
- లంబాడీలపై వేధింపుగా మారుతున్న అతని రాజకీయ ప్రబోధం
- కాంగ్రెస్స్ ఎమ్మెల్యేగా చలామణి అవుతూ వికృత ఆనందం
- ప్రజాప్రభుత్వంలో ప్రజల మధ్యే చిచ్చు పెట్టె ప్రయత్నం

## కేంద్ర ప్రభుత్వానికి రైతుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే, రాష్ట్రానికి తగినంత యూరియా వెంటనే సరఫరా చేయాలి

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఆగస్టు నెల అవసరాలను తీర్చేందుకు రాష్ట్రానికి అదనంగా మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలి
- కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా కు లేఖ



2 లో...

- వర్షాకాలంలో తరచూ ప్రమాదాలు!
- విద్యుత్ ఘాతంతో అనేక మంది మృత్యువాత
- విద్యుత్ హెచ్చుతగ్గులతో గృహోపకరణాలు దగ్ధం
- పొలాల్లో బోర్డు ఆన్ చేసేటప్పుడు అప్రమత్తత తప్పనిసరి!
- నాసిరకం పరికరాలతో అత్యంత ప్రమాదం
- వదులు తీగలు, ఇన్స్ లేషన్ తొలగిన తీగలతో ముప్పు!
- తడి చేతులతో ముడితే అంతే సంగతి
- ఏటా పెరుగుతున్న మరణాల సంఖ్య!



## విద్యుత్‌తో...
# జరభద్రం..

**ఇల్లందు, జులై 27, ప్రజాజ్యోతి:** వర్షాకాలం వచ్చిందంటే చాలు తరచూ విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తుంటాయి. ఈ మూడు నెలలు విద్యుత్ శాఖ సిబ్బందికి, అటు రైతులు ప్రజలకు ఇబ్బందిగా ఉంటుంది. గృహాల్లోని అంతర్గత వైరింగ్ లో ఏమాత్రం నాసిరకం వైరింగ్ చేసిన ఇబ్బంది. వాటిలో నీరు చేరి గృహోపకరణాలు దగ్ధమై అవకాశం ఉంది. అంతేకాకుండా పొలాల్లో బోరుబావుల దగ్గర ఉన్న పంపు సెట్లు దగ్గర అప్రమత్తంగా ఉండాలి. ఏ మాత్రం వైరింగ్ విద్యుత్తు వైర్లకు టేబుల్ వేసి ఉన్న అప్రమత్తంగా ఉండాలి. లేకుంటే ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం లేకపోలేదు. అదేవిధంగా వీధుల్లో ప్రమాదకరంగా

మిగతా 2 లో...

# నాయకుడి చేతిలో చీలికా బాణం.. గిరిజన ఐక్యతకు విఘాతం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 27, ప్రజాజ్యోతి ;** ప్రజా ప్రభుత్వంలో ప్రజల మధ్య చిచ్చుపట్టే ప్రయత్నానికి పూనుకున్నాడు ప్రస్తుత అధికార పార్టీ కాంగ్రెస్ భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు. ప్రజలను అన్ని వైపుల నుండి కలిసిమెలిసి ఉండేలా ప్రయత్నించాల్సిన నాయకుడే చీలికలకు తెర లేపుతున్నాడు. ఎన్నో దశాబ్దాలుగా సమాజం నుండి అసమానతలు ఎదుర్కొంటూ అన్నదమ్ముల వలె కలిసిమెలిసి జీవనం సాగిస్తున్న షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టి) తెగలను చిల్చేందుకు కంకణం కట్టుకున్నాడు ఈ ప్రజాప్రతినిధి. నేరుగా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పునే సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఇతని వ్యవహారం ఇప్పుడు కాంగ్రెస్ నాయకుడి చేతిలో చీలికా బాణం.. గిరిజన ఐక్యతకు విఘాతం అనే విమర్శతో ప్రజా ప్రభుత్వానికి మారక అంటిస్తోంది.

## అందరు కలిసి మెలిసి..

గొండులు, కోయలు, లంబాడీలు, సుగాలి, బంజర, చెంచులు.. ఏ గిరిజన సమాజమైనా సరే, 'నాగరికత' పేరిట వచ్చిన బయటి శక్తుల చేతుల్లో వీరు తమ ఊరుల నుంచి దూరం చేయబడ్డారు, అవమానించబడ్డారు, నిర్లక్ష్యం చేయబడ్డారు. తమ నివాస స్థలాలనూ, గౌరవాన్నీ కోల్పోయారు. కొందరు వారిని వెలివేసి వారి హక్కులను కాలరాశారు. చరిత్ర చూస్తే అన్నివైపులా నుండి ఈ తెగ జాతులు సమాజం నుండి అణచివేతకు గురైనవె. వీరి వ్యవస్థలు, భాషలు, సంస్కృతులు ఏటికి వాటి వేరైనా.. వేదన మాత్రం ఒకటే 'బహిష్కరణ'. అందుకే ఈ తెగల వృద్ధి, జీవన శిలిలో మార్పు కోసం ప్రభుత్వాలు ప్రత్యేక అవకాశాలను కల్పించాయి. ఈ నేపథ్యంలోనే ఈ జాతులన్ని ఇప్పటికి అన్నదమ్ములవలె కలిసి మెలిసి ఉంటారు. అయితే తెల్లం అనైతిక అభ్యర్థన నేపథ్యంగా గిరిజన సముదాయాల్లో అభద్రతా భావం నెలకొంది. దీంతో వందల ఏళ్లుగా భూమి, జాతి, జెండా భాగస్వాములుగా నిలిచిన గిరిజన సముదాయాల మధ్య ఈ చర్య చీలికకు నాంది వేస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## తెల్లం తీరు వివాదాస్పదం..

భద్రాచలం నియోజకవర్గం నుండి ప్రజాసభకు ఎక్కిన షెడ్యూల్డ్ ట్రైబ్ (ఎస్టి) నాయకుడు తెల్లం వెంకట్రావు లంబాడి, సుగాలి, బంజారా తెగలకు ఎస్టి హోదా రద్దు చేయాలని భారత సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్.. ఒక నాయకునిగా ఆయన పాత్రపై తీవ్రంగా ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఒక తెగపై సంభందిత తెగకు సంభందించిన ప్రజా ప్రతినిధి కోర్టులను ఆశ్రయించడం, చీలికలు తెచ్చేలా వ్యవహరించడం చరిత్రలో ఇప్పటి వరకు ఒకసారి జరిగింది. సోయం బాబు రావు అనే మాజీ ఎంపి ఇలాంటి చర్యలకే పాల్పడ్డరు. అయితే అతనికి రాష్ట్ర హై కోర్ట్ లో చుక్కెదురు అయ్యింది. ఈ అంశం తో అతను కూడా రాజకీయ ఉనికిని కోల్పోయి భంగపాటుకు గురయ్యారు. ఇప్పుడు అదే రీతిలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు వంటి ఒక నాయకుడు, తన హోదా, సొంత ప్రయోజనాల కోసం.. కాంగ్రెస్ పార్టి ముసుగులో ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడడం ప్రస్తుతం తీవ్ర వివాదాస్పదం అవుతోంది. వేరే తెగల హక్కులను తిరస్కరించడమే కాక, వారి గుర్తింపునే ప్రశ్నార్థకం చేస్తూన్న ఇతని వ్యవహారం చారిత్రికంగా అగౌరవంగా నిలుస్తుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పిటిషన్తో తెగల మధ్య భేదాలను పెద్దవిగా చూపించి, తను రాజకీయంగా లబ్ది చెందేందుకే అని, ఇది అభివృద్ధి కోసం కాదు.. తన ఆధిపత్యం కోసం చేసే ప్రయత్నంమని పలువురు మండిపడుతున్నారు. అయితే తెల్లం వెంకట్రావు తాను కోయా తెగకు చెందినవారని చెబుతూ, లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కోరడం ఇప్పుడు గిరిజన సమాజం మొత్తం మీదనే దాడిగా మారిందని, ఎస్సీ-ఎస్టీ సమాజాలు చరిత్రపరంగా ఒకటిగా అభివృద్ధి కోసం పోరాడుతున్న తరుణంలో.. ఒక ఆదివాసి, ప్రజప్రతినిది నాయకుడే మరో తెగపై ముద్ర వేయడం అత్యంత బాధాకరమని ఎస్సీ, ఎస్టి సంఘ నాయకులు ఆవేదన తెలుపుతున్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ఐక్యతకు విఘాతం

గిరిజనుల ఐక్యతపై రాజకీయ నేతల నినాదాలు ఒకవైపు... వాస్తవ కార్యకలాపాలు మరోవైపు కొనసాగుతున్నాయి. తాజాగా భద్రాచలం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు, ఎస్టీ జాబితాలో లంబాడి, సుగాలి, బంజారాల హక్కులను ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తిరు తీవ్ర విమర్శలు వెల్లువేత్తుతున్నాయి. ఇది కేవలం న్యాయపరమైన అంశం మాత్రమే కాదు. రాజకీయ ప్రయోజనాల కోసం గిరిజనుల ఐక్యతను దెబ్బతీసేందుకు ఆ పార్టిలోని కొందరి నేతల వ్యూహంగా ఈ చర్యను పలువురు గిరిజన నాయకులు వర్ణిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అధికార హోదాలో ఉన్న ఆ పార్టీ ఎమ్మెల్యేనే ఇలా వర్గీకరణకు, జాబితా నుండి తొలగించడం లాంటి అంశాలతో కోర్టులను ఆశ్రయించడం పట్ల ప్రజా ప్రభుత్వంలో ఐక్యతకు విఘాతం కలుగుతోందా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎస్టీ జాబితాలోని వర్గాల మధ్య స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలదైతే, ఒకటిని ఎత్తి, మరొకదాన్ని తొక్కే ప్రయత్నాలు నైతికంగా, రాజ్యాంగపరంగా సరైనవేనా అనే ప్రశ్నలు సైతం ఇప్పుడు అందరి మదిలో నిలుస్తున్నాయి.

# ఇందిరమ్మ ఇండ్లు చారిత్రాత్మక పథకం

















(మొదటి పేజీ తరువాయి...)
అభివృద్ధి పనుల పురోగతిపై పాల్వంచ లోని ఐడిఓసి సమావేశ మందిరంలో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్ చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ , చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార , పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు, ముందు గా ఈ సమీక్షలో జిల్లాల్లో వర్షాభావం, వరద ముంపు, సీజనల్ వ్యాధులు, ఎరువుల సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ, వనమహోత్సవ కార్యక్రమం, విద్యా రంగ అభివృద్ధి తదితర అంశాలపై సమగ్రం గా చర్చించారు, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దుర్శెట్టి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రు లకు జిల్లాల ప్రస్తుత పరిస్థితులపై వివరాలు ఇచ్చారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదలను ఎదుర్కునేందుకు యాక్షన్ ప్లాన్ తో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఇందిరా సౌర జలవికాసం పథకం కింద ఈ రైతులకు సోలార్ పంపులు, డ్రిప్, స్ప్రింక్లర్లు, ఉద్యానపంటల సాగు కు ఉచితంగా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. మూడు సంవత్సరాల్లో రూ.12,600 కోట్లు ఖర్చు చేసే ఈ పథకం ద్వారా గిరిజన రైతుల అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా చేపల పెంప కాన్ని ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచిం చారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు 25 ఎకరాల స్థలంలో నిర్మించాలని, ఈ పాఠశాలలు ఇతర విద్యా సంస్థలకు ఆదర్శంగా ఉండేలా అభివృద్ధి చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై వర్షాకాలంలో ప్రత్యేక దృష్టి అవసరమని, వైద్య పరీక్షలు నిరంతరం నిర్వహించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా పేదల సంక్షేమానికి, పేదలను ఆర్థికంగా అభివృద్ధి పరచడానికే మహాలక్ష్మి పథకం, 500 కే గ్యాస్ బండ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం కింద ఇప్పటివరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారన్నారు . భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేశామన్నారు. దీనికిగాను ప్రతి సోమవారం వారం నిధులు విడుదల చేస్తున్నామన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా చేయడానికిగాను బ్యాంకు లింకేజీ ద్వారా లక్ష కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. చేపపిల్లల పంపిణిలో ఈ సంవత్సరం ప్రయోగాత్మకంగా మహిళా సంఘాల ద్వారా చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు స్థాపించడం ద్వారా వారిని అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వ పథకా లను ప్రజలకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి పని చేయాలని అన్నారు. వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, రైతుల సమస్యలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, యూరియా తక్కువ ఉన్నట్టు తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మరాదన్నారు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు విద్యాభివృద్ధికి మలుపుతిప్పే కార్యక్రమమని అభివర్ణించారు. ఆగస్టు రెండో వారంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపడతామన్నారు. గత ప్రభుత్వం కంటే ఎక్కువ జాగ్రత్తలు పాటిస్తూ ప్రస్తుతం110 ఎం ఎం చేప పిల్లలు పంపిణీ చేయడంతో పాటుగా, కౌంటింగ్ ప్రకారం అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువు గట్ల పైన చెరువు సామర్థ్యం, ఎన్ని చేప పిల్లలు పెంపకం చేపడుతున్నామని ,వాటి యొక్క ఉత్పత్తి ఎక్కడ నుంచి , వాటి ఖర్చు తదితర పూర్తి వివరాలు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తో పాటు ప్రతి ఒక్క ఇంటి ఆవరణంలో ఐదు మొక్కలను నాటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి మోడల్ గా తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గత పాలనలో అభివృద్ధి కార్యక్రమాలు లేవన్న ఆయన, ఈ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేయడంపై కట్టుబడి ఉందన్నారు. వరదలు, వర్షాలకు సంబంధించి అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. జిల్లాలో సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అధికారులు ప్రజా సంక్షేమ ప్రభుత్వ లక్ష్యాన్ని ముందుంచుకొని పనిచేయాలని అన్నారు. వన మహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్క సంరక్షణ చేపట్టాలన్నారు. రెవెన్యూ శాఖలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆగస్టు 15 నాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసుకుని పంపిణీ చేసే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆగస్టు నెలలో శ్రావణమాసం సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు జరిగేటట్లు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను సరఫరా చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రతివారం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదవారి సంక్షేమం కోసం రూపొందించిన పథకం అన్నారు. దీనిని ప్రజల్లోకి తీసుకోవలసిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధుల పైన ఉందన్నారు. పంచాయతీరాజ్ ,ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని పెండింగ్ లో ఉన్న అన్ని పనులను త్వరితగతను పూర్తి చేయాలన్నారు. రహదారుల వెంట ఏర్పడిన గుంటలను పూడ్చాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నీరు కలుషితమయ్యే అవకాశం ఉందని, అలా జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు. తీసుకోవాలన్నారు. ఆస్పత్రులు, వసతి గృహాలు పర్యవేక్షించడానికి ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి, ప్రతి నెల ఒక ప్రణాళిక ద్వారా ఆసుపత్రులు వసతి గృహాలు పరిశీలించి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్, ఎస్పి రోహిత్ రాజు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి, అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, టి జి ఐ డి సి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సదస్సును జయప్రదం చేయండి


- ఐఎఫ్టియు ఏరియా కార్యదర్శి డి ప్రసాద్

**టేకుల ప ల్లి, జులై2 7 , ప్రజాజ్యోతి:** టేకులపల్లిలో జరుగు భవన, ఇతర నిర్మాణ కార్మికుల ఆగస్టు 1వతేదీన నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని తుమ్మలచేలక, పెట్రామ్ చలక బద్దు తండా,ఎర్రాయిగూడెం, ముక్కంపాడు గ్రామాలలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఎఫ్టియు టేకులపల్లి ఏరియా కార్యదర్శి డి ప్రసాద్ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు పెనకా సత్యం మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు చట్టబద్ధహక్కులు సౌకర్యాలు ఈఎసిఐ సౌకర్యం కల్పించాలని కోరారు. భవన, ఇతర నిర్మాణ కార్మికులకు ఇంది




రమ్మ ఇల్లు ఇవ్వాలని వీరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు .పెండింగ్లో ఉన్న కార్మికుల పిల్లల డెలివరీ డబ్బులను, ప్రమాద బీమాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే జిల్లాలో అనేక పెండింగ్ కేసులు ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేని యెడల భవన,ఇతర నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో విస్తృత ఆందోళన నిర్వహిస్తామని అన్నారు.టేకులపల్లిలో జరుగు భవన నిర్మాణ కార్మిక సంఘంసదస్సుకు సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు అనురాధ ముఖ్యఅతిథిగాపాల్గొని ప్రసంగిస్తారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెనకా సత్యం ,ఈసం కృష్ణ ,ఈసం వెంకన్న,జిగట రవి,చీమల రాజశేఖర్ ,సువర్ణపాక సాయి ,బోర్ర లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెన్నం కుటుంబానికి మాజీ జడ్పీటీసీ పరామర్శ



**బూర్గంపహాడ్, జులై 27 (ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో చెన్నం రవి మాతృమూర్తి చెన్నం లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం ఆమె సంస్మరణ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత రామకొండారెడ్డి దంపతులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెన్నం రవి, కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సారపాక పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీను, యువజన నాయకులు గోనెల నాని, సోము లక్ష్మి చైతన్యరెడ్డి, మండల నాయకులు తుపాకుల రవి, బెజ్జంకి కనకాచారి, ఎస్సీ సెల్ నాయకులు పంగి సురేష్, దాసరి మోహన్లు పాల్గొన్నారు.

## ఘనంగా గురుత్వ వార్షికోత్సవ వేడుక



**ఆళ్లపల్లి. జులై27.ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలోని పునీతులు పేతురు, పౌలు చర్చి విచారణ గురువు ఐదవ గురుత్వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని, రెవరెండ్ ఫాదర్ జేసు ప్రసాద్ తెలిపారు. ఆళ్లపల్లి జిన్నెలగూడెం, మర్కోడు గ్రామాల్లోని క్రైస్తవ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం దివ్యబలి పూజను ఫాదర్ జేసు ప్రసాద్, ఉపగురువు, అరుణ్ కుమార్ లు సమర్పించారు. అనంతరం ఫాదర్ జేసు ప్రసాద్ ఐదవ గురుత్వంలో ప్రవేశించిన నేపథ్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. విచారణలోని పలు సంఘాల క్రైస్తవుల ఆధ్వర్యంలో ఘనంగా పట్టుశాలువలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ సిస్టర్స్ సుపీరియర్ ప్రశాంత, సిస్టర్ డామరీన్, ప్రిన్సిపాల్ మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, సంఘ నాయకులు రాంబాబు, నాగేశ్వరరావు, రామ్మూర్తి, ఉపదేశలు కిరణ్, నాగేశ్వరరావు, అంతోని, యూత్ జీవన్, నవీన్, మహేష్, సందీప్, జోజి, ఉదయ్, శ్రీకాంత్, మహిళలు సులోచన, రుక్మిణి, లలిత, అన్నపూర్ణ, ప్రశాంతి, రాజి, మంగ, సునీత, కుమారి, జయమ్మ, ఏసుమని, రాంభాయ్, శ్రీలత, కనకలక్ష్మి, రమణ, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడుగా గూగులోత్ రామ్ చందర్ ఎన్నిక



**టేకుల ప ల్లి, జులై2 7 , ప్రజాజ్యోతి:** టేకుల ప ల్లి మండల సిపిఐ కార్యదర్శి గుగులోత్ రాంచందర్ ను జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నుకున్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా బాధ్యతలో ఉండి మండల పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పార్టీ ప్రజా సంఘాలు మహిళా సంఘం విద్యార్థి సంఘం యువ జన సంఘం ఏఐటీయూసీ సంఘాలను బలోపేతం చేస్తానని కోరారు. ఎంతో నమ్మకంతో జిల్లా పార్టీ ఇచ్చిన బాధ్యతను నిర్వహిస్తానని తెలిపారు.

## కార్మికుల పక్షాన ఐఎన్టీయూసీ



**ఇల్లందు, జులై 27, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ కార్మికుల పక్షాన ఐఎన్టియుసి ఉంటుందని ఆ సంఘ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షుడు జె వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్థానిక ఐఎన్టీయూసీ కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు రావలసిన హక్కుల గురించి దశలవారి పోరాటాలను నిర్వహిస్తామని తెలిపారు. జెకె ఓసి తొడగింపు ప్రాజెక్టు విషయంలో స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, యంపి ల సహకారంతో త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. సింగరేణిలో కార్మికుల సమస్యలను ఐఎన్టియుసి చొరవతో రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడం జరిగిందని తెలిపారు. సెంట్రల్ జనరల్ సెక్రెటరీ, అసం ఘటిత రంగం ఇంచార్జ్ గోచికొండ సత్యనారాయణ, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు భూక్య నాగేశ్వరరావు, మహబూబ్, సెంట్రల్ జాయింట్ సెక్రటరీ తోట వెంకటేశ్వర్లు, సెక్రటరీ అన్వర్, బ్రాంచ్ సెక్రటరీలు ఈరియా నాయక్, బోల్లెద్దుల ప్రభాకర్, జెకె ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు బాబురావు, జెకె ఓసి అసిస్టెంట్ బిట్ సెక్రటరీ పి మాధవ్, వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ మధు, ఎస్ అండ్ పీసీ కెఓసి పిట్ సెక్రటరీ కె. సత్యనారాయణ, ఎస్ అండ్ పీసీ ఫిట్ సెక్రెటరీ వీరన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర ఆధ్వర్యంలో రెయిన్ కోట్లు పంపిణీ



**బూర్గంపహాడ్, జులై 27 (ప్రజా జ్యోతి):** పారిశుధ్యం లోపించకుండా గ్రామాల్లో తమవంతు కర్తవ్యంగా నిరంతరం శ్రమిస్తున్న పంచాయతీ కార్మికులకు రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర ఆధ్వర్యంలో ఆదివారం రెయిన్ కోట్లు పంపిణీ చేశారు. పారిశుధ్య కార్మికులు 120 మందికి క్లబ్ అధ్యక్షుడు రాంబాబు చేతులమీదుగా ఈవో కంది రమేష్ పర్యవేక్షణలో పంచాయతీ కార్మికులకు అందజేశారు.అనంతరం క్లబ్ అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పంచాయతీ కార్మికులు విధినిర్వహణలో ఎండనకా... వాననకా లెక్కచేయక విధులు నిర్వహిస్తున్నారని, వారికి తమవంతుగా ఈ సహాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చాంద్ పాషా, సభ్యులు చెంగల్రావు, గోవిందరావు, సౌరవ్ ముఖర్జీ, తిరుపతి ఏసోబు, రోటరాక్ట్ అధ్యక్షురాలు విద్యావాణి, సెక్రటరీ మల్లికార్జున్, ప్రవీణ్, రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర సభ్యులు పాల్గొన్నారు.

## కన్నులపండుగ గా రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం కల్చరల్ , జులై 27,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణ పుష్పాలతో అర్చన అర్చకులు జరిపారు. అంతరాలయంలోని ధృవ మూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం, నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## భద్రాచలం వద్ద నిలకడగా గోదావరి



**భద్రాచలం, జులై 27,ప్రజాజ్యోతి :** భద్రాచలం వద్ద గోదావరి వరదనీటి ప్రవాహం నిలకడగా ఉంది. ఉదయం 6 గంటలకు 35.60 అడుగులు ఉన్న గోదావరి మధ్యాహ్నం సమయానికి 35.50 అడుగులకు చేరుకుని నిలకడగానే కొనసాగుతుంది. గత రెండు రోజులుగా ఎగువన కురుస్తున్న వర్షాలకు గోదావరికిలో వరదనీరు వచ్చి చేరడంతో భద్రాచలం వద్ద క్రమం గోదావరి ప్రవాహం పెరిగింది. వర్షం తగ్గడంతో పాటు ఎగువన వర్షాలు తగ్గుముఖం పట్టడంతో క్రమేపీ భద్రాచలం వద్ద గోదావరి వరదనీటి మట్టం తగ్గుతూ వస్తోంది. సాయంత్రానికి ఈ వరద ప్రవాహం మరింత తగ్గే అవకాశం ఉందని సీడబ్ల్యూసీ అధికారులు చెబుతున్నారు.

## గ్రామ దేవతలకు బోనాల సమర్పణ



**టేకులపల్లి, జులై27,ప్రజాజ్యోతి:** మండలంలోని వెంకట్య తండా, సాయన్నపేట, గ్రామంలోని పెద్ద మనుషుల ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ దేవతలకు బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఉదయం అర్చకులు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనం తీసి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డప్పుచప్పుళ్ళ, పోతురాజుల విన్యాసాలతో ఊరేగించి గ్రామ దేవతలకు సమర్పించారు.అనంతరం మహిళలు గ్రామ దేవతలకు ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వానికి రైతుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే, రాష్ట్రానికి తగినంత యూరియా వెంటనే సరఫరా చేయాలి

**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 27, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని రైతులకు యూరియా అందకపోవడం వల్ల తీవ్ర సంక్షోభం నెలకొనడంతో, కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణలో ఖరీఫ్ పంటల సాగు ఉద్ధృతంగా సాగుతున్న నేపథ్యంలో, ఆగస్టు 2025 నెలలో యూరియా వినియోగం 3 లక్షల మెట్రిక్ టన్నుల ( ఎల్ ఎం టి ఎస్)కు పైగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో, కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా కు లేఖ రాసిన తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రానికి అదనంగా మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించాలని కోరారు, ఇప్పటికే జూన్, జూలై నెలల్లో యూరియా సరఫరా తక్కువగా ఉండటంతో, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని లేఖలో స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 1.16కోట్ల ఎకరాల పంటలలో ముఖ్యంగా వరి, పత్తి, మక్క వంటి ప్రధాన పంటలకు యూరియా అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రం వద్ద 1.45 లక్షల మెట్రిక్ టన్నుల మాత్రమే మిగిలి ఉండగా, ఏప్రిల్ నుండి జూలై 2025 మధ్య కాలంలో 2.37 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు నమోదైనట్టు తెలిపారు. ఈ లోటు వల్ల సాగు ప్రక్రియకు అంతరాయమయి పంట దిగుబడి నాణ్యతపై ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని, అవసరమైన యూరియాను సమయానికి సరఫరా చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి ఇప్పటివరకు అందించిన సహాయానికి కేంద్రానికి కృతజ్ఞతలు తెలుపుతూ, రైతులకు మద్దతుగా మరింత సహకారం అందించాలని లేఖలో కోరినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# విద్యుత్ తో జర భద్రం

(మొదటి పేజీ తరువాయి...)

ఉండే ట్రాన్స్‌ఫార్మర్ లకు దూరంగా ఉండటం మేలు, లేదంటే హై ఓల్టేజీ ప్రవహించే ట్రాన్స్ఫార్మర్ల దగ్గర ఇనుప కంచెలు స్తంభాలకు విద్యుత్ ప్రవహించే అవకాశం ఉంది. ముఖ్యంగా వర్షాకాలంలో తడి చేతులతో విద్యుత్ స్తంభాలను తాకకూడదు. ఏదైనా విద్యుత్ సమస్య ఉంటే విద్యుత్ అధికారులను సంప్రదిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. వర్షాకాలంలో ఈదురు గాలులకు విద్యుత్ తీగలు ఎక్కడికక్కడ తెగిపడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అంతే కాకుండా విద్యుత్ స్తంభాలు విరిగిపోయే ప్రమాదం ఉంది. ఇంటి దగ్గరలో గాని వీధుల్లో కాని విద్యుత్ తీగలు వేలాడుతున్న వదులుగా ఉన్న అవి గాలికి గాలి తాకిడికి రాపిడికి తెగిపడే అవకాశం ఉంటుంది. అటువంటి పరిస్థితి ఎదురయితే సమీపంలోని విద్యుత్ అధికారులు, సిబ్బందికి సమాచారం ఇవ్వాలి. దీంతో ప్రమాదాలు అరికట్టవచ్చు. ఇంటికి ఎర్త్ తప్పనిసరి. వర్షాకాలంలో కాకుండా అతర కాలాల్లో ఇంట్లోనే గృహోపకరణాలు మోటర్లు పాడవకుండా ఉండాలంటే ముందుగా ఇంటికి ఎంతో అవసరం ఎర్త్ అవసరం, దీనివల్ల ఇంట్లోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ గృహోపకరణాలకు ప్రమాదం వాటిల్లకుండా ఉంటాయి. దీంతో పాటు యంసిబిలు తప్పనిసరిగా వినియోగించాలి, దీనివల్ల విద్యుత్తులో హెచ్చుతగ్గులు వచ్చినా అది నిరోధిస్తుంది. రైతులు జాగ్రత్తలు పాటించాలి. ఈ వర్షాకాలంలో ఎక్కువ మంది రైతులు పొలాల్లో పని చేస్తారు. అవసరమైతే మోటార్లను ఉపయోగిస్తారు. మోటార్ కు వినియోగించి తీగలు ఎలక్ట్రికల్ పరికరాలు నాణ్యమైనవే వినియోగించడం మంచిది. బురదలో వైర్లు పడనియ్యకుండా చూడాలి. అలాంటప్పుడు ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం లేకపోలేదు. అంతేకాకుండా మోటారు స్విచ్ ఆన్ చేసినప్పుడు గ్లౌజులు వేసుకుంటే మంచిది, లేదా పొడిగుడ్డతో చేతులు తుడుచుకొని స్విచ్ ఆన్ చేయాలి.

## నాణ్యతలో రాజీ పడొద్దు

విద్యుత్ ప్రమాదాలు తగ్గాలన్న వాటిని నిర్వహించాలన్న ఇంటికి వాడే విద్యుత్ పరికరాలు తీగలు నాణ్యమైనవి వినియోగించుకోవాలి. ఏమాత్రం చౌకబారు పరికరాలు, తీగలు, స్విచ్ బోర్డు, ఎంసిబిఎస్సి లు వాడినా ప్రమాదం ఒక్కోసారి ఇంటర్నల్ యంసిబిలు దగ్ధమయి అగ్ని ప్రమాదం సంభవించే అవకాశం ఉంటుంది.

## అతుకులు వద్దు

గృహాలకు పారిశ్రామిక కంపెనీలు, షాపులకు వినియోగించే విద్యుత్ తీగలు కొత్తగా ఉండటం మంచిది. అతుకులు వేసిన తీగలను వినియోగిస్తే తీగలు రాపిడికి ప్రమాదం జరిగే అవకాశముంది. అందులోనూ వర్షాకాలంలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుంది. ఇంట్లో ఏదైనా విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే అనుభవజ్ఞులైన ఎలక్ట్రీషియన్ తో సమస్యను పరిష్కరించుకోవాలి. సమస్య చిన్నది అని మనం రిపేరు చేయడం మంచిది కాదు. దీనివలన భవిష్యత్తులో కూడా పలు సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. గ్రీజర్, ఫ్రీజ్, ఎలక్ట్రికల్ స్టవ్, మోటర్లు, ఏసీ వంటి ఉపకరణాలను రిపేర్ చేసేటప్పుడు నిపుణులతో చేస్తే మీరు వాటిని



వినియోగించే వస్తువులు కొత్తవి నాణ్యమైన వినియోగించుకోవాలి. లేదంటే తిరిగి మరమ్మతులకు గురయ్యే ప్రమాదం ఉంది. దీపాల స్తంభాలతో మున్సిపాలిటీ గ్రామాలు, ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న స్తంభాన్ని స్టీల్ వి ఉంటుంటాయి. వదులుగా ఉన్న తీగలు ఇన్సులేషన్ తొలగిన తీగలు స్తంభాలకు తాకినప్పుడు వాటిని తెలియక తడి చేత్తో పట్టుకున్నప్పుడు ఎందరో తమ విలువైన ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. గతంలో కొన్ని ప్రాంతాల్లో పిల్లలు, పెద్దలు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. జనావాసాల్లో స్టీల్ విద్యుత్ స్తంభాలు ఉంటే వాటికి పివిసి షీట్ లతో కవర్ చేయాలని అధికారులను ఆదేశించిన అన్ని చోట్లా ఏర్పాటు చేయడం లేదు. ఇంట్లో మాత్రం తడి చేతులతో ఎలక్ట్రికల్ ఉపకరణాలు ఎట్టి పరిస్థితులలో తాగవద్దు. గదుల్లో గీజర్లు ఆఫ్ చేసిన తరువాత నీటిని తాగాలి. చాలామంది గీజర్లు పని చేస్తుండగానే నీటిలో చేతులు పెడుతుంటారు. వంట గదిలో రైస్ కుక్కర్ లు నీటిని వేడి చేసే షెడ్యూల్ అడుగు భాగంలో తడి లేకుండా చూసుకోవాలి. తక్కువ ఎత్తులో విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో విద్యుత్ తీగలు ఇంటికప్పు నుండి వెళితే భవనం పైకి వెళ్లి బట్టలు ఆరవేయడం చేయకూడదు. ఇలాంటి జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి ప్రాణనష్టం జరగదనేది మాత్రం వాస్తవం.

# వ్యాధుల భయం...
# వర్షాకాలంలో సీజనల్ జ్వరాలు

- డెంగీ, మలేరియా వ్యాపించే అవకాశం
- పరిసరాల పరిశుభ్రత పాటిస్తే మేలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యుల సూచన

**భద్రాచలం , జూలై 25 , ప్రజాజ్యోతి :** వర్షాకాలంలో కలుషిత నీరుతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. గోదావరి పరివాహక ప్రాంతమైన భద్రాచలం డివిజన్ ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉంది. ఏటా వర్షాకాలం ప్రారంభంలో వ్యాధులు విస్తరించడం, ఏజెన్సీ మండలాలు ఉండడంతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా భద్రాచలం డివిజన్ ఏజెన్సీ లోని దుమ్ముగూడెం ,చర్ల మండలాలలోని గిరిజన ప్రాంతాల్లో ఏటా సీజనల్ వ్యాధులు ప్రబలుతుంటాయి. మలేరియా, డయేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, తదితర సీజనల్ వ్యాధులో ఏటా డివిజన్ వాసులు విలవిలలాడుతున్నారు. వ్యాధి తీవ్రత అధికమై అకాల మరణానికి గురైన సంఘటనలు లేక పోలేదు. కలుషిత నీరు, డ్రైనేజీ, పారిశుధ్య లోపం ప్రధాన కారణాలని అభిప్రాయ పడుతున్నారు. భద్రాచలం డివిజన్ లోని 3 మండలాలో భద్రాచలం లో ఏరియా హాస్పిటల్ తోపాటు 7 ఆరోగ్య ఉపకేంద్రాలు ఉన్నాయి ,చర్ల మండలంలో సీహెచ్ సి కేంద్రంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు



2,ఆరోగ్య ఉపకేంద్రాలు 12, దుమ్ముగూడెం మండలంలో 3 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాలు 14 ఉన్నాయ్.ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు మెరుగైన సేవలను అందిస్తున్నారు ,కానీ చర్ల ,దుమ్ముగూడెం మండలాల్లోని కొన్ని గ్రామాలకు కనీసం కాలినడకన కూడా వెళ్లే పరిస్థితి లేక పోవడం, వర్షా కాలంలో వాగులు, వంకలు దాటుకుంటూ అక్కడి చేరుకోవడం వైద్య సిబ్బందికి సవాలుగా మారింది.' వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఇలాంటి సమస్యాత్మక ప్రాంతాల్లో ముందే అత్యవసర మందులు, చికిత్స సామగ్రి అందుబాటులో ఉంచినట్లయితే కొంత మేరకు ఉపశమనం క లిగించే అవకాశం ఉందని చెబుతున్నారు

## జాగ్రత్తలు పాటిస్తే..

సీజనల్ వ్యాధుల బారిన పడకుండా వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ప్రధానంగా పాటించాల్సి ఉంటుంది. ఈ సీజన్లో టైఫాయిడ్, మలేరియా, డయేరి యా, డెంగ్యూ, చికున్ గున్యా తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది. వర్షం నీరు నిలువ ఉంటే దోమలు పెరగడానికి దోహద పడుతాయి. మురికి నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తాగు నీరు కలుషితం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి. ఈ క్రమంలో కాచి చల్లార్చిన నీరు తాగడం శ్రేయస్కరమని డాక్టర్లు చెబుతున్నారు. ఆ విధంగా ప్రజలు కనీస జాగ్రత్తలు పాటిస్తే కలుషిత నీటి నుంచి బయట పడతారు. అలాగే ఇళ్లలో నీటి పాత్రల పై తప్పని సరిగా మూతలు ఉంచుకోవాలి. వీటితో పాటు ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. నిలువ ఉంచిన పదార్థాలను తినకుండా ఉంటే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. వేడి పదార్థాలు తీసుకోవాలని, పిల్లలు, పెద్దలు వ్యక్తిగత పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తే కొంత వరకు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉంటారని వైద్యులు సూచిస్తున్నారు.

## సమస్యాత్మక ప్రాంతం..

భద్రాచలం డివిజన్ లో సమస్యాత్మక గిరిజన ప్రాంతంగా చెబుతున్న దుమ్ముగూడెం మండలంలోని మనుగట్ట ,మూలకనపల్లి ,గద్దమడుగు గ్రామాలలో ఏటా వర్షాకాలం లో అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. ప్రజలు రోగాల బారిన పడుతూ కొన్ని సందర్భాల్లో మృత్యువాత పడిన సంఘటనలు సైతం లేక పోలేదు. మలేరియా, టైయిపాడ్, చికున్ గున్యా వంటి వ్యాధుల బారిన పడి గిరిజనులు అల్లాడిపోతున్నారు. ముఖ్యంగా చర్ల మండలపరిధిలోని ఎర్రంపాడు ,చెన్నంపురం ,పూసుగుప్ప ,ఉంజుపల్లి ,బత్తినపల్లి గిరిజన ప్రాంతాల్లోనే అంటువ్యాధుల సమస్య అధికంగా ఉత్పన్నమవుతోంది. దీనికి తోడు ఇక్కడి నీటి వనరులు కూడా అంటువ్యాధులు ప్రబలేందుకు కారణమవుతున్నాయి ,గిరిజన గ్రామాల్లో డ్రైనేజీ లేక పోవడంతో మురుగు నీరు ఇంటి ఆవరణలోనే నిలువ ఉండడం, దోమలు వృద్ధి చెందడంతో పాటు మరుగుదొడ్లు సౌకర్యం లేక పోవడం తదితర అంశాలు వ్యాధులు ప్రబలేందుకు ప్రధాన కారణాలవుతున్నాయి. గతంలో ఏక్కడెక్కడ మలేరియా, డయేరియా సంఘటనలు నమోదు అయ్యాయో పరిగణలోకి తీసుకుని ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంచి అవగాహన కల్పించడంతో పాటు అంటువ్యాధులను ప్రాథమిక దశలోనే నియంత్రించే చర్యలు చేపడితే సీజనల్ వ్యాధులతో చోటు చేసు కుంటున్న అనర్థాలను అడ్డుకునే అవకాశం ఉందని చెబుతున్నారు.



### అప్రమత్తంగా ఆరోగ్యశాఖ : డాక్టర్ చైతన్య ,డిప్యూటి డీఎం హెచ్ఓ



సీజనల్ వ్యాధుల నియం త్రణ కోసం వైద్య ఆరోగ్య శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉంది. ఎప్పటికప్పుడు సిబ్బందితో సమావేశాలను నిర్వహిస్తు సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికలను సిద్ధం చేశాం. ఏజెన్సీ ప్రాంతాల్లోని వైద్య సిబ్బందిని మరింత అప్రమత్తం చేశాం. గ్రామాల్లో మలేరియా సర్వే కొనసాగు తోంది. వార్షకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా గర్భిణు లు కాన్పుకు వారం రోజుల ముందే ఆసుపత్రు ల్లో అడ్మిట్ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటు న్నాం. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో సరిపడా మందులు అందు బాటులో ఉన్నాయి.

# ఉద్యమమే ఊపిరిగా....! నిత్య పోరాట యోధుడు

- 3వ సారి సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎస్.కె సాబీర్ పాషా ఏకగ్రీవంగా ఎన్నిక
- పార్టీ అందించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తా... ఎస్.కె సాబీర్ పాషా సిపిఐ జిల్లా కార్యదర్శి





**అశ్వారావుపేట, జూలై 27, ప్రజాజ్యోతి:** విద్యార్థి దశ నుండి ఉద్యమమే ఊపిరిగా నిత్యపోరాట యోధుడిగా కమ్యూనిస్టు పార్టీలో చురుకైన పాత్ర పోషించి కార్మిక ఉద్యమాల్లో తనదైన ముద్ర వేసిన సాబీర్ పాషా 3వసారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ లో రెండవ రోజు జరిగిన సిపిఐ జిల్లా మూడవ మహాసభల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు భాగం హేమంతరావు బొల్లోజు అయోధ్య సమక్షంలో జిల్లా కౌన్సిల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 78 మంది కౌన్సిల్ సభ్యులు 27మంది కార్యవర్గ సభ్యులు ముగ్గురు ఆహ్వానితులుగా మహాసభలో ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

### సాబీర్ పాషా ప్రస్థానం ఇలా....!

ఎంఏలో సోషయాలజీ విద్యనభ్యసించిన పాషా తొలి నుండి వామపక్ష భావజాలం కలిగిన వ్యక్తిగా ముద్ర పడ్డారు. ఏఐఎస్ఎఫ్ కొత్తగూడెం కార్యదర్శిగా 1995లో భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్న పాషా 7 సంవత్సరాల పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి, అధ్యక్షులుగా విధులు నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా 2001వ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టిన ఆయన పార్టీ అవసరాల నిమిత్తం 2002 సంవత్సరంలో కొత్తగూడెం పట్టణ సిపిఐ కార్యదర్శిగా ఎంపికయ్యారు. కొత్తగూడెం మున్సిపాలిటీకి వైస్ చైర్మన్ గా 2005వ సంవత్సరం నుండి 2010వ సంవత్సరం వరకు బాధ్యతలు చేపట్టారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శిగా 2009 నుండి 2017 వరకు పార్టీలో చురుకైన పాత్ర పోషించిన ఆయన 2017వ సంవత్సరంలో పాల్వంచలో జరిగిన జిల్లా మహాసభల్లో తొలిసారి జిల్లా కార్యదర్శిగా, మణుగూరు మహాసభల్లో రెండవసారి ఇప్పుడు అశ్వారావుపేటలో జరిగిన మూడవ జిల్లా మహాసభలో మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లాలో పట్టున్న నాయకుడిగా మృదుస్వభావిగా పేరు గడించిన ఆయన 2024వ సంవత్సరంలో కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు శాసన సభ్యులుగా విజయం సాధించ టంలో కీలక పాత్ర పోషించారు. పార్టీ గుర్తించి తనపై పెట్టిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించి పార్టీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని సాబీర్ భాషా తెలిపారు. జిల్లా కార్యదర్శిగా మూడోసారి ఎన్నికైన ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# సమాజ మార్పు యువత వల్లే సాధ్యం

- ప్రశ్నించే శక్తులను లేకుండా చేయాలని చూస్తున్నారు
- మతాల పేరుతో ప్రజల మధ్య చీలికలు తెస్తున్నారు
- దేశవ్యాప్తంగా కమ్యూనిస్టుల అవసరన్ని ప్రజలు గుర్తిస్తున్నారు
- కేంద్రంలో బిజెపి నీతిమాలిన రాజకీయాలు చేస్తోంది... భాగం హేమంతరావు... సిపిఐ జాతీయ సమితి సభ్యులు




**అశ్వారావుపేట, జూలై 27, ప్రజాజ్యోతి:** సమాజంలో మార్పు యువత వల్లే సాధ్యమని, ప్రశ్నించే శక్తులను లేకుండా చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నీతిమాలిన రాజకీయాలు చేస్తుందని, దేశాభివృద్ధిని, పేద ప్రజల అభ్యున్నతిని పక్కనపెట్టి మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు కోసం దిగజారుడు పనులు చేస్తున్నారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో (మియాజాని నగర్) శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ లో భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి కొత్త గూడెం జిల్లా మూడో మహాసభలు రెండవ రోజు నిర్వ హించారు. ఈ సందర్భంగా హాజరైన ప్రతినిధులను ఉద్దేశించి భాగం హేమంతరావు మాట్లాడుతూ దేశ రాజకీయాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బ్రష్టు పట్టిస్తుందని, స్వతంత్ర ప్రతిపత్తి గల ఎన్నికల సం ఘాన్ని సైతం రాజకీయాలకు పావుగా వాడుకుంటున్నారన్నారు. ప్రజాస్వామ్య లౌకిక వ్యవస్థను కాపాడుకునేందుకు పోరాటాలు చేయాల్సిందే అని పిలుపుని చ్చారు. చర్చలకు ఆహ్వానించమని మావోయిస్టులు కోరుతున్న ఆపరేషన్ కగార్ పేరుతో వారిని నిర్ధక్ష్య న్యంగా చంపుతున్నారన్నారు. ప్రశ్నించే శక్తులను లేకుండా చేయాలనే బిజెపి పని చేస్తుందని కొందరు జర్నలిస్టులు, మేధావులు ,కవులు, కళాకారుల పైన కూడా నీతిమాలిన చర్యలు చేపడుతున్నారన్నారు. అమరవీరుల స్ఫూర్తితో కమ్యూనిస్టులుగా మనం ముందుకు సాగుదామని కార్మికులు ,కర్షకులు, పేదల అభ్యున్నతి కోసమే ఎర్రజెండా పుట్టిందని దానిని అంతమొందించడం ఎవరితరం కాదన్నారు. డబ్బు లు ఉంటే ఎన్నికల్లో గెలవచ్చనే ధోరణిలో బిజెపి ఉంద ని దేశ సంపదను ఆదాని ,అంబానీలకు దోచిపెట్టి బిజెపి సృష్టిస్తున్న విధానాలు దారుణమన్నారు. అబద్ధాలను నిజాలుగా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం బిజెపికే చెల్లిందన్నారు. మహారాష్ట్రలో మోసపూరితంగా గెలిచేందుకు కొత్త ఓట్లు చేర్చాలని ఎన్నిక లు జరగనున్న బీహార్లో ఇంటెన్సీ రివిజన్ పేరిట 60 లక్షల ఓట్లను తొలగించారన్నారు. తెలంగాణ రాష్ట్రం లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని జిల్లాలో ప్రతి ఎకరాకు సీతారామ ప్రాజెక్టు ద్వారా నీరందించాలన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు, రాష్ట్ర , జిల్లా,మండల కార్యదర్శులు ప్రజాసంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేటవాసికి దక్కిన గౌరవం

- తెలుగు విశ్వవిద్యాలయ పుస్తక ముద్రణకు ప్రభాకరాచార్యుల రచనలు ఎంపిక



**అశ్వారావుపేట, జూలై 27, ప్రజాజ్యోతి:** అశ్వారావుపేట వాసి ప్రభాకర చార్యులకు అరుదైన గౌరవం దక్కింది. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వారు నిర్వహిస్తున్న పుస్తక ముద్రణకు సాహితీవేత్త, సీ.నా.రె అ వార్డు పురస్కార గ్రహీత ,విశ్వకర్మ లెజెండరీ సిద్ధాంత సిద్ధాంతపు ప్రభాకరాచా ర్యులు వ్రాసిన పుస్తకం ఎంపికైంది. ఈ మేరకు విశ్వవిద్యాలయం రిజిస్టర్ నుండి ప్రభాకరాచార్యకు లేక అందింది వివిధ పత్రికల్లో ముద్రించబడిన పరిశోధన వ్యాసాలు సెమినార్లలో సమర్పించిన పరిశోధన పత్రాలను ప్రభాత సుమాలు పేరుతో గ్రంథంగా ముద్రించుటకు విశ్వవిద్యాలయం ఎంపిక చేసినట్లు లేఖలో పేర్కొన్నారు. నవంబర్ లోపుగా ఈ గ్రంథం పాఠకులకు అందుబాటులోకి రాను న్నట్లు తెలియజేశారు. గతంలోనూ ఈ రచయిత వ్రాసిన "అడ్డం తిరిగిన ఆదర్శా లు" గ్రంధాన్ని ముద్రించిన తెలుగు విశ్వవిద్యాలయం మరోమారు తమ ఆర్థిక సహకారంతో "ప్రభాత సుమాలు" ముద్రించడం ఎంతో సంతోషం కలిగించిం దని తెలిపిన రచయిత, తన రచనను ఎంపిక చేసిన విశ్వవిద్యాలయం జ్యూరీ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

# నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్



**భద్రాచలం, జూలై 27,ప్రజాజ్యోతి :** భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ ఉదయం 10.30 గంట లకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందించాలని తెలిపారు.

# భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న దర్శకుడు బోయపాటి



**భద్రాచలం, జూలై 27,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించి స్వామివారి గర్భ గుడిలో పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం అందించి తీర్ధప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఆయనతో పాటు అరకు ఎమ్మెల్యే రేగం మచ్చా లింగం స్వామివారిని దర్శించుకోగా ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వారు ఉప ఆలయాలైన లక్ష్మీతాయారు, అభయాంజనేయస్వామి ఆలయాలను దర్శించి పూజలు చేశారు. ఆలయ విశిష్టతను అర్చకులు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# రామయ్య సేవలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్





**భద్రాచలం జూలై 27,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి దర్శించు కున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా ధ్వజస్తంభ వద్ద నమస్కరించుకుని అంతరాలయంలోని మూలవ రుల వద్ద ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉపా యాలను సందర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అర్చకులు ఆయనకు లక్ష్మీకాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం చేసి స్వామి వారి ప్రసాదాలు, శేషవస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆలయ వేద పండితులు లింగాల ప్రసాద్ శర్మ, జిసిసి మేనేజర్ జయరాజు, మానవహక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, గిరిజన సంఘం నాయకులు పూనెం ప్రదీప్ కుమార్, తెల్లం నరేష్, పూనెం కృష్ణ పాల్గొన్నారు.